ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-సోమందేపల్లి

ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు డిమాండ్ చేశారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మంగళవారం గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాజశేఖర్, ప్రధాన కార్యదర్శిగా సునీల్, కోశాధికారిగా చంద్రనాయక్, ఉపాధ్యక్షులుగా నరసిమ్మూర్తి, గంగాధర్, మంజునాథ్, సహాయ కార్యదర్శులుగా రమేష్, శబ్ద తుల్లా నరసింహమూర్తి, యూనియన్ సభ్యులను ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. నూతన అధ్యక్షులు రాజశేఖర్ మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నరసింహులు మాట్లాడుతూ కనీస వేతనం రూ. 26వేలు, మ్యాండెస్ విధానం రద్దు, పిఎఫ్, ఇఎస్ఐ అమలు, ప్రమోషన్స్, తదితర సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.నరసింహులు, జిల్లా ఉపాధ్యక్షులు బాబుల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దీపం ఉండగానే తోడేద్దాం..!

- యథేచ్ఛగా ఇసుక,మట్టి అక్రమ తవ్వకాలు
- అధికార పార్టీ నేతలకు కాసులపంట
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

'దీపముండగానే ఇళ్లు చక్కబెట్టుకోవాలి'... అన్న చందంగా ఉంది అధికారపార్టీ నేతల తీరు. అధికారం ఉండగానే ఇసుక, మట్టిని తోడేసి కాసులు వెనకేసుకోవాలన్న యోచనలోనున్నట్టు కనిపిస్తోంది. సార్వత్రిక ఎన్నికలకు సమయం సమీపిస్తున్న తరుణంలో ఈ తవ్వకాలు మరింత వేగంగా జరుగుతున్నాయి. కొన్ని నెలల్లోనే ఎన్నికలు జరిగితే ఫలితాలు ఎలాగుంటాయో చెప్పలేమనని అధికారంలోనున్నప్పుడే సంపాదించేసుకోవాలన్న ఆత్రుతతో ఉన్నట్టు కనిపిస్తోంది. ఎక్కడ ఇసుక ఉన్నా తోడేస్తున్నారు. దానికి అనుమతులున్నాయా... లేదా అన్నది కూడా సంబంధం లేకుండా జెబిసిలు పెట్టడం ఇసుకను తోడేడం జరుగుతోంది. ఇందులోనూ పోటీలు పడి ఇటీవల సత్యసాయి జిల్లాలో ఇద్దరు నేతలు కొట్టుకునే వరకు వెళ్లడం చర్చనీయాంశం అయిన విషయం తెలిసిందే.

కళ్లముందే తోడేస్తున్నా

అనంతపురం జిల్లాలోని పెద్దపప్పూరు మండల కేంద్రంలో గ్రామం ఆనుకునే పెన్నానది ఉంది. ఈ నది ఎదుటే తహశీల్దారు కార్యాలయం, మండల ప్రజా పరిషత్ కార్యాలయం, కాస్త దూరంగా పోలీసు స్టేషన్లు ఉన్నాయి. ఈ కార్యాలయాలకు ఆనుకునే ఎప్పుడూ ఐదు నుంచి ఆరు ఎక్స్‌వేటర్లు ఉంటాయి. అక్కడి నుంచి అర కిలోమీటర్ల ముందర ఈ వాహనాలు ఇసుకను తోడి టిప్పర్లలో నింపేస్తున్నారు. ఇది ఏదో ఒకటో.. రెండో కాదు... రోజుకు వందల సంఖ్యలో టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా ఇసుక అనుమతుల్లేకుండానే విక్రయాలు సాగుతున్నాయి. అయినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడని పరిస్థితులు నెలకొన్నాయి. ఇదిచూసి ఆందోళన చెందిన కింది స్థాయి ఉద్యోగులు సమాచారాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారు చూసీచూడనట్టు ఉంటుండటం గమనార్హం. ఎక్కడైనా ఇసుక అక్రమ రవాణా జరిగితే చర్యలు తీసుకుంటామనే అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

ఇద్దరు నేతల మధ్య బాహాటంగానే ఘర్షణ

సత్యసాయి జిల్లాలో ముదిగుబ్బ మండలంలో ఇటీవలనే ఇద్దరు నేతల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. ఒక వాహనాన్ని తగులబెట్టారు. దీనికి ప్రధాన కారణంగా ఇసుక తవ్వకాల్లో పోటీయేనన్న ఆరోపణలున్నాయి. ముందు నుంచి ఒక నాయకుడు ఇసుకను పెద్దఎత్తున ఇక్కడ తవ్వకాలు సాగిస్తుండగా, తాజాగా మరో నాయకుడు తానేం తక్కువ అని రంగంలోకి దిగడంతో ఇద్దరి మధ్య ఆధిపత్యపు పోరు మొదలై ఘర్షణకు దారి తీసింది. అయినా అధికారులు మాత్రం మౌనంగానే ఉండటం గమనార్హం.

కళ్లుమూసుకున్న అధికారులు

అధికార పార్టీ నేతలకు ఆదాయ వనరుగానున్న ఇసుక అక్రమ తవ్వకాలపై చర్యలు తీసుకోవాలంటే అధికారులు కూడా వెనకడుగు వేస్తున్నారు. పట్టుకుంటే ఉన్నత స్థాయి నుంచి ఒత్తిళు వచ్చి, తమపై ఎటువంటి చర్యలుంటాయోనని భయపడుతున్నారన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. దీంతో తెలిసినా తమకెందుకని అటువైపు కన్నెత్తి చూడకుండా ఉంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. పెద్దపప్పూరు ఇసుక తవ్వకాలపై తాడిపత్రి మైన్సు అసిస్టెంట్ డైరెక్టరును వివరణ కోరే ప్రయత్నం చేయగా ఆయన అందుబాటులోకి రాలేదు. స్థానిక అధికారుల దృష్టికి తీసుకెళ్లినా మౌనమే సమాధానం రావడం గమనార్హం.

నేడు పుట్టపర్తికి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రాక

రాష్ట్రపతి పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న డిఐజి, ఎస్పీ, పోలీసు ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము పుట్టపర్తికి బుధవారం రానున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం నాడు రాష్ట్రపతి పర్యటనకు సంబంధించి అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రపతి ఢిల్లీ నుంచి ప్రత్యేక వాయుసేన విమానంలో సత్యసాయి విమానాశ్రయానికి మధ్యాహ్నం 2-45గంటలకు చేరుకుంటారు. విమానాశ్రయం నుంచి ప్రశాంతి నిలయం వరకు కట్టుదిట్టమైన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. విమానాశ్రయం నుంచి ప్రశాంతి నిలయం వరకు ఇనుపచివ్వల బారికేడ్లను రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి మూడు గంటలకు ప్రశాంతి నిలయానికి చేరుకుంటారు. అనంతరం సత్యసాయి మహాసమాధిని దర్శించుకుని అక్కడి నుంచి సాయి హీరా గ్లోబల్ కన్వెన్షన్ సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ సత్యసాయి విశ్వవిద్యాలయం 42వ స్నాతకోత్సవంలో పాల్గొని ప్రసంగిస్తారు. అనంతరం విద్యార్థులకు బంగారు పథకాలు, డాక్టరేట్లు, డిగ్రీ పట్టాలను అందజేస్తారు. కార్యక్రమం అనంతరం ప్రశాంతి నిలయంద శ్రీనివాస అతిథి గృహంలో కొద్దిసేపు విశ్రాంతి తీసుకుని అనంతరం సత్యసాయి విమానాశ్రయానికి చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీకి ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్ళనున్నారు. రాష్ట్రపతికి స్వాగతం పలకడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ బుధవారం 12 గంటలకు సత్యసాయి విమానాశ్రయానికి చేరుకోనున్నారు. ముఖ్యమైన అధికారులు, కలెక్టర్, డీఐజీ అమ్మిరెడ్డి, ఎస్పీ మాధవరెడ్డి, అనంతపురం ఎస్పీ అన్బురాజన్ ట్రస్ట్ వర్గాలు రాష్ట్రపతికి స్వాగతం, వీడ్కోలు పలకనున్నారు.

రాష్ట్రపతి పర్యటన సందర్భంగా బందోబస్తుకు వచ్చినపోలీసు సిబ్బంది

పుట్టపర్తిలో పటిష్టబందోబస్తు

పుట్టపర్తి రూరల్ : రాష్ట్రపతి, గవర్నర్ పర్యటన సందర్భంగా పుట్టపర్తిలో పోలీసులు పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. విమానాశ్రయం నుంచి ప్రశాంతి నిలయం వరకు అడుగడుగునా బందోబస్తు ఏర్పాటు చేశారు. బందోబస్తు ఏర్పాట్లను డిఐజి, ఎస్పీలు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. 5 మంది ఐపిఎస్ అధికారులు, 15 మంది అదనపు

పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

ఎస్పీలు, 40 మంది డీఎస్పీలు, 70 మంది సిఐలు, 170 మంది ఎస్ఐలతోపాటు గ్రేహౌండ్స్, స్పెషల్ పార్టీ బలగాలు, నేషనల్ సెక్యూరిటీ రాష్ట్రపతి భద్రతను పర్యవేక్షించనున్నారు. బందోబస్తు నిమిత్తం విధులకు వచ్చిన సిబ్బందితో సిబ్బందితో సత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి మంగళవారం నాడు సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. రాష్ట్రపతి కాన్వాయ్ రిహాల్సర్స్‌ను విమానాశ్రమం నుంచి సాయికుల్వంత్, సాయిహీరా కన్వెన్షన్ హాల్ వరకు డిఐజి రవిప్రకాష్, సత్యసాయి, అనంతపురం, కడప జిల్లాల ఎస్పీలు ఎస్వీ మాధవ్‌రెడ్డి, అన్బురాజన్, సిద్ధార్థ కౌశల్‌లు పరిశీలించారు. రాష్ట్రపతికి శ్రీసత్యసాయి విమానాశ్రయంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున మంత్రి ఉష శ్రీ చరణ్ స్వాగతం పలుకనున్నారు.

నేడు పట్టణంలో ట్రాఫిక్ మళ్లింపు

పుట్టపర్తి క్రైమ్ : భారత రాష్ట్రపతి ద్రౌపతిముర్ము పుట్టపర్తి పర్యటన సందర్భంగా పట్టణంలో బుధవారం ట్రాఫిక్‌ను మళ్లింపు చేశారు. ఈ మేరకు పుట్టపర్తి పట్టణ సిఐ కొండారెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు గణేష్ సర్కిల్ నుంచి సత్యమ్మ గుడి వరకు ఎటువంటి వాహనాలు అనుమతించబోమని తెలిపారు. ఆర్టీసీ బస్సులు ఉదయం 10 గంటల నుంచి ఆరు గంటల వరకు గణేష్ సర్కిల్ నుంచి బస్టాండ్‌కు అనుమతి లేదన్నారు. ఎనుములపల్లి నుంచి టిడిపి కార్యాలయం మీదుగా కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వరకు వెళ్తాయన్నారు. కియా బస్సులు ఉదయం 6 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కర్ణాటకనాగేపల్లి బ్రిడ్జి నుంచి టిడిపి కార్యాలయం, ఎనుములపల్లి, బ్రాహ్మణపల్లి మీదుగా సత్యసాయి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి మీదుగా కియాకు చేరుకోవాలని తెలిపారు.

గెజిట్ అమలు చేయకపోతే గుడ్‌విల్ వెనక్కి ఇవ్వండి..!

కూరగాయల వ్యాపారుల నిరసన

మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న కూరగాయల వ్యాపారులు

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మాణం చేసిన కూరగాయల మార్కెట్ బహిరంగ వేలం సమయంలో పురపాలక సంఘం వారు విడుదల చేసిన గెజిట్‌ను అమలు చేయడానికి సాధ్యం కాకపోతే తాము చెల్లించిన గుడ్‌విల్ డబ్బులను వెనక్కి ఇవ్వాలని కూరగాయల వ్యాపారులు డిమాండ్ చేశారు. పురపాలక సంఘం కూరగాయల మార్కెట్‌లో అద్దెకు తీసుకున్న గదులకు అద్దెలు చెల్లించని కూరగాయల వ్యాపారులకు మున్సిపల్ రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేశారు. వ్యాపారులు నూతన మార్కెట్ ముందు భాగంలో తోపుడు బండ్లవారు, ఇతర దుకాణాదారులు కూరగాయలను విక్రయిస్తుండడంతో తమకు వ్యాపారాలు జరగడం లేదని, బహిరంగ వేలం సమయంలో విడుదల చేసిన గెజిట్‌ను అమలు చేయాలని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌కు కోరారు. అమలు చేయకపోతే కూరగాయల దుకాణాలను నిరవధికంగా మూసివేసి ఆందోళన చేస్తామని వ్యాపారులు అన్నారు. మున్సిపల్ అధికారులు సమస్యలు పరిష్కరించకపోవడంతో మంగళవారం నుంచి కూరగాయల వ్యాపారులు వారి దుకాణాలను నిరవధికంగా మూసివేసి ఆందోళన చేపట్టారు. మార్కెట్ నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు వ్యాపారులు ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయంలో నిరసన తెలిపారు. అక్కడ కమిషనర్ లేక పోవడంతో వైసిపి కార్యాలయం వద్దకు వచ్చి వైసిపి నాయకులు వేణురెడ్డికి సమస్యను వివరించి న్యాయం చేయాలని కోరారు. అధికారులతో మాట్లాడి అందరికీ న్యాయం చేస్తానని ఆయన హామి ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘం వారు నూతనంగా నిర్మాణం చేసిన కూరగాయల మార్కెట్‌లో 99 షాపులను రూ.4 లక్షల నుంచి రూ.51 లక్షల వరకు బహిరంగ వేలంలో గుడ్ విల్ చెల్లించి గదులను అద్దెకు తీసుకున్నామన్నారు. ఆ సమయంలో మున్సిపల్ శాఖ వారు విడుదల చేసిన గెజిట్‌లో మార్కెట్ చుట్టూ రెండు కిలోమీటర్ల వరకు తోపుడుబండ్ల వ్యాపారులకు అనుమతులు ఇవ్వమని, ఇతర దుకాణదారులు కూరగాయలను విక్రయించకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో లక్షలాది రూపాయలు వడ్డీకి తీసుకొని వచ్చి పురపాలక సంఘానికి గుడ్ విల్ చెల్లించామన్నారు. గదులు అద్దెకు తీసుకుని 18 నెలలు పూర్తి అవుతున్నప్పటికీ ఇంతవరకు గెజిట్‌లో పేర్కొన్న విధంగా నిబంధనలను అమలు చేయలేదన్నారు. మార్కెట్‌లో వ్యాపారాలు జరగక గుడ్ విల్ కోసం చేసిన అప్పులకు వడ్డీలు సైతం చెల్లించని స్థితిలో కూరగాయల వ్యాపారులు ఉన్నారన్నారు. ఇది చాలదన్నట్లు పురపాలక సంఘం వారు అద్దెలు, దానికి వడ్డీలు వేసి వేలాది రూపాయలు చెల్లించాలని నోటీసులు ఇవ్వడం ఎంతవరకు న్యాయమన్నారు. మార్కెట్‌లో కనీస సౌకర్యాలు ఇప్పటివరకు పురపాలక సంఘం వారు కల్పించలేదన్నారు. సౌకర్యాలను కల్పించి, రైతు బజార్‌లో ఉన్న కూరగాయల హోల్‌సేల్ దుకాణాలను ఖాళీ చేయించి, వాటిని మార్కెట్ వద్దకే తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. దీంతోపాటు తమ అద్దెలను మాఫీ చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. లేనిపక్షంలో నిరవధికంగా దుకాణాలను మూసివేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ అసోసియేషన్ నాయకులు శీన, మురళి, నరసింహ, జిబి, మంజు, నవాబ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి చేయూత

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

మత్స్యకారుల సంక్షేమం కోసం ప్రభుత్వం వివిధ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందించి వారిని ప్రోత్సహిస్తున్నట్లు కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. ప్రపంచ మత్స్య దినోత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌తో పాటు అగ్రిబోర్డు ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎంపికైన 16 మంది మత్స్యకారుల లబ్ధిదారులకు ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దేశీయ చేపల వినియోగం పెంచి మత్స్యకారులను అన్ని విధాలా ఆదుకునే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకుని అభివద్ధి చెందాలని ఆయన కోరారు. ముఖ్యంగా చేపలవేట జీవన ఆధారంగా బతికే మత్స్యకారులకు సామాజికంగా ఆర్థికంగా ఎదిగేందుకు కోట్లాది రూపాయలు సహాయాన్ని ప్రభుత్వం అందజేస్తున్నదని తద్వారా మత్స్యకారుల కుటుంబాలలో ఎంతోమందికి లబ్ధి చేకూరుతుందన్నారు. జిల్లాలో వివిధ ప్రాంతాల్లో ఫిష్ ఆంధ్ర చేపల అమ్మక కేంద్రాలు 35 దాకా ఏర్పాటు కావడం జరిగిందన్నారు. ఇందులో సబ్సిడీ రూపంలో 11.53 లక్షలు మత్స్యకారులకు లబ్ధి చేకూరుతుందన్నారు. చేపల పిల్లల పంపిణీ కింద పేరూరు, చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా గతంలో 7.63 లక్షల చేపలను పంపిణీ చేసిందన్నారు. ఈ సంవత్సరంలో కూడా ఈ ప్రక్రియ కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు. ఇటీవల పెనుకొండ అమ్మవారి పల్లి వద్ద కియో పరిశ్రమ దగ్గర పిష్‌డైలీ రెస్టారెంట్‌ను 40 శాతం సబ్సిడీతో ప్రారంభించినట్లు చెప్పారు. జిల్లాలో 47 మత్స్యకార సహకార సొసైటీ అభివద్ధి కోసం ప్రభుత్వపరంగా అగ్ని చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. నేడు మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా 18 మంది మత్స్యకారులకు 60 శాతం సబ్సిడీతో 30 వేల విలువగల ఐస్ బాక్స్ కలిగిన ద్విచక్ర వాహనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార శాఖ అధికారులు జ్యోతి శంకరయ్య, బాబయ్య, భార్గవి, రామాంజనేయులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు ద్విచక్రవాహనాలను పంపిణీ చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు

మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

యుటిఎఫ్ రామగిరి మండల నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) రామగిరి మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు యుటిఎఫ్ శ్రీసత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎస్.జయచంద్రారెడ్డి తెలిపారు. మంగళవారం రామగిరి మండలం గంతిమర్రి మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో యుటిఎఫ్ మండల కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో నిరంతరం ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణకు, ఉపాధ్యాయుల సంక్షేమం, హక్కుల సాధన కోసం యుటిఎఫ్ పోరాడుతోందన్నారు. అంతేగాకుండా లక్షకు పైగా సభ్యత్వం కలిగి ఉన్న ఏకైక ఉపాధ్యాయ సంఘంగా నిలిచిందన్నారు. ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులందరూ యుటిఎఫ్‌ను బలపరచాలని పిలుపునిచ్చారు. అనంతరం యుటిఎఫ్ మండల అధ్యక్షులుగా బాలగొండ శివయ్య, ప్రధాన కార్యదర్శిగా ఏ.వినయ్ కుమార్ రెడ్డి, గౌరవాధ్యక్షులుగా బి.గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బి.పద్మజ, ఎన్. వెంకటశివారెడ్డి, కోశాధికారిగా ఎం.రామకృష్ణారెడ్డి, జిల్లా కౌన్సిలర్లుగా సకల చంద్రశేఖర్, ఇ. మల్లేసు, పి.సురేష్, ఎస్.ప్రసాద్‌తో పాటు మండల కార్యవర్గ సభ్యులుగా తులసమ్మ, మల్లికార్జున, విజయ్, నాగసేన కుమార్, ఉమా మహేష్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-కదిరి అర్బన్

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు మంగళవారం స్థానిక రాణిపేట హైస్కూల్‌లో ఎంఇఒ చెన్నక్రిష్ణ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ అధ్యక్షులు త్రిమూర్తులు, హెచ్ఎం జనార్ధన, లైబ్రేరియన్ కృష్ణకిషోర్‌రెడ్డి, పాఠకులు, విద్యార్థులు, సిబ్బంది చాంద్‌బాషా పాల్గొన్నారు.

ఇన్‌పుట్ సబ్సిడీ అర్హుల జాబితా విడుదల

మడకశిర : రొళ్ల కరువు మండలాల జాబితాలో ఉందని, ఖరీఫ్ సీజన్‌లో ఈక్రాప్, ఈకెవైసి చేసిన రైతులే ఇన్‌పుట్ సబ్సిడీకి అర్హులవుతారని ఎఒ రాజ్యలక్ష్మి తెలిపారు. ఆమె మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఖరీఫ్-2023 ఈ క్రాప్‌కి సంబంధించి కరువు నివేదిక ప్రకారం ఇన్‌పుట్ సబ్సిడీ అర్హుల జాబితాను మండల పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల్లో ఈ నెల 21 నుంచి 25వ తేదీ వరకూ ప్రకటిస్తామన్నారు. 25వ తేదీ వరకూ అర్జీలు తీసుకొని సంబంధిత ఆర్‌బికెలో పరిశీలిస్తామని ఎఒ తెలిపారు.

హామీలు నెరవేర్చాలని పారిశుధ్య కార్మికుల నిరసన

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

కళాజ్యోతి సర్కిల్‌లో మోకాళ్లపై నిరసన వ్యక్తం చేస్తున్న పారిశుధ్య కార్మికులు

సిఎం జగన్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని సిఐటియు ఆధ్వర్యంలో పారిశుధ్య కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కార్మికులు పట్టణంలోని సిఐటియు కార్యాలయం నుంచి ర్యాలీ కళాజ్యోతి సర్కిల్ చేరుకుని రోడ్డుపై మోకాళ్లపై నిల్చొని నిరసన తెలిపారు. నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నగరాల సుందరీకరణ, అమృత్ పట్టణాలు, స్వచ్ఛభారత్ లాంటి ఆకర్షణీయమైన పేర్లు పెట్టి కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నాయన్నారు. కార్మికులు చాలీచాలని జీతాలతో కుటుంబాలు గడవక అవస్థలు పడుతున్నా పట్టించుకునే దిక్కే లేరన్నారు. ఇకనైనా పారిశుధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు, ఒపిఎస్ అమలు, క్లాప్ డ్రైవర్లకు రూ. 18,500 వేతనం, తదితర డిమాండ్లను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సిపిఎం పట్టణ కార్యదర్శి నాగార్జున, సీనియర్ నాయకులు బాషా, వెంకటస్వామి, సిఐటియు నాయకులు ఎల్.ఆదినారాయణ, ఆయూబ్‌ఖాన్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు, ఇంజినీరింగ్ సెక్షన్ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

3న 'స్కాలర్‌షిప్' పరీక్ష

ప్రజాశక్తి-కొత్తచెరువు

2023-24 విద్యా సంవత్సరానికిగానూ డిసెంబర్ 3వ తేదీ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ జగనన్న జాతీయ ఉపకారవేతన(స్కాలర్‌షిప్) పరీక్ష నిర్వహిస్తున్నట్లు డిఇఒ మీనాక్షి తెలిపారు.

జగనన్న 'భూభక్ష సర్వే' : గుండుమల

సచివాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తున్న గుండుమల తిప్పేస్వామి, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-మడకశిర

వైసిపి ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమం 'జగనన్న భూ రక్ష సర్వే' కాదు భక్ష సర్వే అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామ సచివాలయం ఎదుట మంగళవారం గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు నిరసన తెలిపారు. ఇందులో భాగంగా కల్లుమర్రి పంచాయతీలో భూములను రీ సర్వే చేసి ఇచ్చిన పాస్ బుక్ జిరాక్స్ ప్రతులను ఆ పంచాయతీ రైతులు, మహిళలు సచివాలయం ఎదుట దహనం చేశారు. గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ కల్లుమర్రి పంచాయతీకి చెందిన రైతుల భూములను 30వ తేదీ లోపు రీ సర్వే చేసి పూర్తి వివరాలు తెలపాలని, లేకపోతే డిసెంబర్ 1వ తేదీ రైతులతో కలిసి సచివాలయానికి తాళం వేసి నిరసన తెలుపుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, పట్టణ అధ్యక్షుడు మనోహర్, సర్పంచి నాగరాజు, ఉప సర్పంచి మోహన్, కన్నా, మల్లికార్జున, కృష్ణమూర్తి, రవికుమార్, మారుతిరెడ్డి, వీరక్యాతప్ప, పెద్దమూర్తి, నరసింహమూర్తి, కొండప్ప, నరసన్న, జంగంరెడ్డి, ప్రభాకర్, రైతులు, మహిళలు పాల్గొన్నారు

ధర్మవరంలో 'తాహా బ్యూటీ ట్రెండ్స్' ప్రారంభం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరం పట్టణంలోని పార్థసారథి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన "తాహ బ్యూటీ ట్రెండ్స్"ను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, తాడపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, మత గురువులు జనాబ్ అహ్మద్ హుస్సేన్‌జీలు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాహ సంస్థ అధినేత డాక్టర్ మాలి మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ ప్రకతి సిద్ధమైన వైద్యాన్ని చేరువ చేస్తున్న తాహ సంస్థ మరో ముందడుగు వేసి ధర్మవరం పట్టణంలో కాస్మోటిక్ ఆయుర్వేద ఆర్గానిక్ హెర్బల్ బ్యూటీ ట్రెండ్స్ షోరూమ్‌ను ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందన్నారు. పూర్తిస్థాయి ఫ్యామిలీ బ్యూటీ సెలూన్ ఆయుర్వేద మసాజ్ సెంటర్ బ్రైడల్ మేకప్ వంటి ఆధునిక సేవలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటికే గుత్తిలో తమ బ్రాంచ్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. ప్రస్తుతం ధర్మవరం ప్రాంతంలో బ్రాంచ్‌ను ఏర్పాటు చేశామన్నారు. భవిష్యత్తులో మరిన్ని బ్రాంచ్‌లను విస్తరింపచేసే ఆలోచనలో ఉన్నట్లు తెలిపారు.

తాహ బ్యూటీ ట్రెండ్స్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

గవర్నర్, విసి నుంచి బంగారు పతకం అందుకుంటున్న జ్ఞానవర్షిణి రెడ్డి

రాజస్థాన్‌లో పురం విద్యార్థిని ప్రతిభ

హిందూపురం : పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయులు సురేష్‌రెడ్డి కుమార్తె జ్ఞానవర్షిణిరెడ్డి రాజస్థాన్ ఉదయపూర్‌లో ఉన్న సర్ పదంపత్ సింఘానియా యూనివర్సిటీలో ఈసిఈ చదువుతోంది. చివరి సంవత్సరం పరీక్షల్లో యూనివర్సిటీ టాపర్‌గా, బ్రాంచ్ టాపర్‌గా నిలిచి రెండు బంగారు పతకాలు సాధించింది. సోమవారం రాత్రి జరిగిన స్నాతకోత్సవంలో ఆ రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీ విసి నుంచి పతకాలు అందుకుంది. హిందూపురం విద్యార్థిని రాజస్థాన్‌లో సత్తా చాటడంపై పురం పాత్రికేయులతో పాటు పట్టణ వాసులు హర్షం వక్తం చేసి, విద్యార్థిని జ్ఞానవర్షిణిరెడ్డిని అభినందించారు.

కాంగ్రెస్ మండల కన్వీనర్‌గా లక్ష్మీనారాయణ

గోరంట్ల రూరల్ : కాంగ్రెస్‌పార్టీ మండల కన్వీనర్‌గా బోయ లక్ష్మీనారాయణ రెండోసారి నియమితుల య్యారు. ఆయన మాట్లాడుతూ నాపై

నమ్మకం ఉంచి రెండోసారి అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానం, సిడబ్ల్యుసి మెంబర్ రఘువీరారెడ్డి, పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు, రాష్ట్ర ఉపా ధ్యక్షులు కెటి శ్రీధర్, జిల్లా అధ్యక్షులు సుధాకర్, పెనుగొండ నియోజకవర్గం ఇన్‌ఛార్జి నరసింహు లుకు కృతజ్ఞతలు తెలిపాడు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ గాలి వీస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధి కారంలో ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంద న్నారు. ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించి న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఎపిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేస్తామని తెలిపారు.

రైతుల నుంచి ధాన్యం కొనుగోలు

పరిగి : మండల పరిధిలోని వనంపల్లి, సిరెకోలం, బీచిగానిపల్లి, పరిగి గ్రామాల్లో ఈ ఏడాది రైతులు సాగు పండించిన రాగి ధాన్యాన్ని మంగళవారం సివిల్ సప్లైస్ అధికారులు కొనుగోలు చేశారు. రైతుల నుంచి క్వింటా రూ.3,846 చొప్పున కొనుగోలు చేసి రేషన్ దుకాణాల్లో కార్డుదారులకు చౌక ధరకు అందజేస్తున్నట్లు డిఎం అశ్వర్థనాయక్ తెలిపారు. పరిగిలో 9.5 క్వింటాళ్ల, జంగాలపల్లిలో 6.5 క్వింటాళ్ల రాగి ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా కొనుగోలను చేస్తున్నామని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతుల వద్దకే వెళ్లి కొనుగోలు చేస్తామని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఆర్ఐ సిద్దేశ్వర్ , ఎఒ లలిత, విఆర్ఒ చిరంజీవి ఉన్నారు.

చేపల సంఘం అధ్యక్షునికి సన్మానం

కొత్తచెరువు : పుట్టపర్తిలోని కలెక్టరేట్ లో మంగళవారం ప్రపంచ ఫిష్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్రి అడ్వైజరీ కమిటీ ఛైర్మన్ అవుటాల రమణారెడ్డి, జిల్లా ఫిషరీస్ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, సంఘం సభ్యులు బుక్కపట్నం చెరువు చేపల సంఘం అధ్యక్షుడు చింతకాయల మురళిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చేపల సంఘం సభ్యులు నాగభూషణ్, చింతకాయల అశ్వత్థప్ప, సాయి, రామకృష్ణ, పాల్గొన్నారు.

పొదుపు సంఘాల ఆందోళన

ముదిగుబ్బ : కొత్త రుణాల మంజూరులో స్థానిక ఎపిజిబి బ్యాంకు అధికారులు కాలయాపన చేస్తున్నారని పొదుపు సంఘాల సభ్యులు మండిప డ్డారు. ఈ మేరకు మంగళవారం సిపిఐ ఆధ్వర్యంలో వారు స్థానిక ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకుకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. సిపిఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ బకాయిలు చెల్లించిన 9 సంఘాలకు వెంటనే కొత్త రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. స్పందించి న బ్యాంక్ మేనేజర్ సమస్యను ఉన్నతాధి, కారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ఆందోళన విరమించారు. కార్యక్రమంలో బాబు, తిప్పయ్య, ఆదినారాయణ, లింగప్ప, వెంకటనారాయణ, మహిళలు పాల్గొన్నారు.

'చలో విజయవాడ'ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-సోమందేపల్లి

కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల పిలుపుమేరకు ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో చేపట్టనున్న కార్మిక, రైతు మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో 'చలో విజయవాడ' కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం దేశానికి హాని చేసే కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తోందని మండిపడ్డారు. ఇటువంటి ప్రభుత్వాన్ని దింపడమే ధ్యేయంగా, కొత్తగా కేంద్రం, రాష్ట్రాల్లో ఏర్పడే ప్రభుత్వాలు కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను అమలు చేయాలంటే భయపడే స్థాయిలో కార్మిక, రైతు ఐక్య పోరాటాలు చేయాలన్నారు. ధరల నియంత్రణ, ఆహారం, మందులు, వ్యవసాయ ఉపకరణాలపై జిఎస్టి రద్దు, పెట్రో ఉత్పత్తులపై ఎక్సైజ్ పన్ను తగ్గింపు, రైల్వే రాయితీలు, ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ, కనీస వేతనం రూ. 26వేలు, ప్లేజ్ విధానం రద్దు, విశాఖ స్టీల్ ప్రయివేటీకరణ నిలుపుదల, కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ కార్మికుల రెగ్యులరైజ్, విద్యుత్ సవరణ చట్టం రద్దు, అంగనవాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, తదితర స్కీం వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం, పెన్షన్, గ్రాట్యుటీ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అమలు, తదితర సమస్యలపై మహాధర్నా చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు జి.రాజుగోపాల్, మండల కార్యదర్శి, ఎస్.చాంద్‌బాషా, శ్రీకాంత్, సిఐటియు నాయకులు చంద్రశేఖర్, రామాంజనేయులు, కార్మికులు షీలా నారాయణ స్వామి, బి.కిష్టప్ప, యు.వెంకట్రాముడు, కె.కిష్టప్ప, బాబా, ఆటో యూనియన్ నాయకులు తిరుమలేష్‌నాయక్, శివకుమార్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు .

సోమందేపల్లి : 'చలో విజయవాడ' కరపత్రాలు విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు

పుట్టపర్తి రూరల్ : ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే రైతు కార్మిక మహాధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శులు బాబావలి, రమేష్, పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో, పుట్టపర్తి, ప్రశాంతిగ్రామ్, మామిళ్లకుంట క్రాస్, తదితర గ్రామాల్లో 'చలో విజయవాడ' కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆఫీస్ సెక్రటరీ సిద్దు, ఆటో కార్మికులు, ట్రాన్స్‌పోర్ట్ రంగ కార్మికులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మద్యం మత్తులో యువకుడు మృతి

రొద్దం : మద్యం మత్తులో ఓ యువకుడు మృతి చెందినట్లు ఎస్ఐ వలిబాషా తెలిపారు. మండల పరిధిలోని నారనాగేపల్లి గ్రామానికి చెందిన నాగరాజు మద్యా నికి బానిసై ప్రతిరోజూ అతిగా మద్యం తాగి గ్రామంలో ఎక్కడ పడితే అక్కడ పడిపోయేవాడు. దీనికితోడు నిత్యం కుటుంబ సభ్యులు, గ్రామస్తులతో గొడవలు పడేవాడు. ఈ క్రమంలో రెండ్రోజుల క్రితం అతిగా మద్యం తాగి ఇంటికెళ్లాడు. నిద్రలోనే మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న పోలీసులు అతడి ఇంటికి చేరుకొని విచారణ చేపట్టారు. అతడి భార్య చాకలి బేబి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు తెలిపారు.

'పురం'లో మూడు ప్రాంతాల్లో చోరీ

హిందూపురం : పట్టణంలో ఒకే రోజు 3 ప్రాంతాల్లో చోరీలు జరగడం తీవ్ర చర్చకు దారితీసింది. వివరాలు.. పట్టణ టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్న మార్కెట్ సమీపంలో ఉన్న ఫుడ్ మార్ట్ షట్టర్లను దొంగలు పగులగొట్టారు. మంగళవారం ఉదయం గుర్తించిన నిర్వాహకుడు మంజునాథ్‌రెడ్డి ఫిర్యాదు చేయగా సిఐ సిబ్బందితో అక్కడికి చేరుకుని పరిశీలించారు. లోపల బీరువాలో ఉన్న రూ. 7.50 లక్షల నగదుతో పాటు సీసీ కెమెరాలకు సంబంధించిన హార్డ్ డిస్క్ ఎత్తుకెళ్లినట్లు నిర్ధారించారు. వన్ టౌన్ స్టేషన్ పరిధిలోని మేళాపురం సర్కిల్‌లో ఉన్న శ్రీనివాసులు ఫొటో స్టూడియోలో రూ. లక్ష విలువ చేసే రెండు కెమెరాలు ఎత్తుకెళ్లారు. కొట్నూరు మార్కెట్ యార్డులో పని చేస్తున్న జియావుల్లా భార్య మహిళా పోలీస్. వీరు వారి వారి విధులకు వెళ్లారు. వీరి ఇంట్లో పట్టపగలే దొంగలు చొరబడి సుమారు రూ. 3 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు ఎత్తుకెళ్లారు. ఆయా సంఘటనలపై పోలీసులు కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

దొంగ అరెస్టు.. బంగారు ఆభరణాలు స్వాధీనం

కొట్నూరులో జరిగిన చోరీ కేసులో మంగళవారం సాయంత్రం దొంగను అరెస్టు చేశారు. సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని ధర్మపురంలో నివాసం ఉంటున్న బాబాఫకృద్దీన్‌ను అరెస్టు చేసి 55 గ్రాముల బంగారు ఆభరణాలను రికవరీ చేశామన్నారు. కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ఆయన అభినందించారు. మేళాపురం సర్కిల్‌లోని ఫొటో స్టూడియోలో జరిగిన చోరీ కేసునూ త్వరలోనే ఛేదిస్తామన్నారు.

గ్రామీణులకు అందని వైద్యసేవలు

ప్రయివేటు క్లినిక్‌లను ఆశ్రయిస్తున్న పేదలు

ప్రజాశక్తి-నంబులపూలకుంట

ప్రతి ఒక్కరికీ అందుబాటులో నాణ్యమైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి గ్రామంలో వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్ పేరుతో భవనాలు నిర్మించింది. అందులో ఉచితంగా వైద్య సేవలు అందించడానికి ప్రతి గ్రామానికి ఓ ఎంఎల్‌హెచ్‌పి గ్రామీణ స్థాయిలో 15 రకాల వైద్య పరీక్షలు, 12 రకాల వైద్య సేవలు అందించాల్సి ఉంది. కానీ గ్రామీణ స్థాయిలో సబ్ సెంటర్ ద్వారా వైద్య సేవలు అందకపోవడంతో నిరుపేదలు ప్రయివేటు క్లినిక్, ఆర్‌ఎంపి వైద్యులను ఆశ్రయిస్తున్నారు. ఇప్పుడున్న సీజన్‌లో దోమల వ్యాప్తి ఎక్కువై ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

తాళం వేసి ఉన్న తూర్పునడింపల్లి సబ్ సెంటర్

అయితే మండల పరిధిలోని తూర్పునడింపల్లి సబ్ సెంటర్‌కు తాళం వేయడంతో చాలామంది రోగులు ప్రయివేటు క్లినిక్‌లకు వెళ్తున్నారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామీణ స్థాయిలో ఉండే అన్ని సబ్ సెంటర్లలో సమయపాలన పాటించి, రోగులకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

టిడిపితోనే బిసిల అభివృద్ధి

ప్రజాశక్తి-మడకశిర

టిడిపితోనే బిసిల అభివృద్ధి అని కుంచిత వక్కలిగ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు విఎం. పాండురంగప్ప, హితందూపురం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు బిఎల్ఆర్ వీరకేతరాయప్ప పేర్కొన్నారు. వారి అధ్యక్షతన మంగళవారం అమరాపురం మండల పరిధిలోని మదనకుంట గ్రామంలో 'బిసిల పోరుబాట' కార్యక్రమం నిర్వహించారు. పాండురంగప్ప మాట్లాడుతూ ఎన్టీఆర్ చట్టసభల్లో బిసిలకు 24 శాతం రిజర్వేషన్ కల్పించగా చంద్రబాబు 34 శాతానికి పెంచారన్నారు. పనిముట్లు, వ్యవసాయ పరికరాలు, బిసిల కార్పొరేషన్ ఏర్పాటు చేసి సబ్సిడీలు కల్పించారన్నారు. జగన్ పాలనలో బిసిలపై దాడులు, అక్రమ అరెస్టులు, దౌర్జన్యాలు ఎక్కువయ్యాయన్నారు. రాబోయే రోజుల్లో బిసి కులాలన్నీ ఏకమై ఈ ప్రభుత్వాన్ని ఇంటికి

బిసిల పోరుబాట నిర్వహిస్తున్న నాయకులు

సాగనంపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సమితి రాష్ట్ర డైరెక్టర్లు బి.నారాయణప్ప, జయరామప్ప, తిమ్మేగౌడ్, పార్లమెంట్ డైరెక్టర్ రవికుమార్, సన్న మారేగౌడ్, బండి రమేష్, వి.కెంపరాజ్, తమ్ముడేపల్లి హనుమంతరాయప్ప, రంగస్వామి, అలీగౌడ్, కాంతప్ప, గోవిందరాజ్, షణ్ముఖ, మంజునాథ్, హనుమంతురాయప్ప, ధనుంజయ, రంగప్ప, సిద్దేశప్ప, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

అదనపు బస్సు నడపాలని విద్యార్థుల ధర్నా

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ధర్మవరం ఆర్టీసీ డిపో నుంచి న్యామద్దెల మీదుగా ముష్టికోవెలకు అదనంగా బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పిడిఎస్‌యు, ఎఐఎస్‌బి, పిఎస్‌యు, ఎన్‌ఎస్‌యుఐ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా రోడ్డుపై బైఠాయించి ధర్నా చేశారు. సంఘాల నాయకులు మాట్లాడుతూ న్యామద్దెల, ముష్టికోవెల నుంచి ఒకే బస్సు ఉండటంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీసీ డిఎంకు పలుమార్లు విన్నవించినా ఫలితం లేదన్నారు. గతంలో ఆయా గ్రామాలకు రెండు బస్సులు నడిచేవన్నారు. కావున ప్రస్తుతం కూడా

ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ధర్నా చేస్తున్న విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు

రెండు బస్సులు ఏర్పాటు చేయాలని, లేనిచో పెద్దఎత్తున ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ధర్నాలో నిరంజన్‌యాదవ్, పోతలయ్య, నరేంద్ర, బండారు చైతన్య, నందగోపాల్, సునీల్, సాయినాథ్‌రెడ్డి, సుకృత్, విజయ్ పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్ బాల్ పోటీలకు కెజిబివి విద్యార్థినులు

ప్రజాశక్తి-రొద్దం

స్థానిక కస్తూర్బా గురుకుల బాలికల విద్యాలయ విద్యార్థులు జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ నాగరత్న మంగళవారం తెలిపారు. ఈ నెల 10, 11 తేదీల్లో జరిగిన పోటీల్లో జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి, 18 నుంచి 20వ తేదీ వరకూ ఒంగోలులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి జూనియర్ విభాగంలో పల్లవి, సీనియర్ విభాగంలో రాజేశ్వరి ఎంపికైనట్లు ఆమె తెలిపారు. విద్యార్థినులను, పిఇటి రాధాను ప్రిన్సిపల్‌తో పాటు తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

పల్లవి, రాజేశ్వరిలతో ప్రిన్సిపల్ నాగరత్న, కెజిబివి బృందం

అభివృద్ధే సిఎం జగన్ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-కదిరి అర్బన్

అభివృద్ధి చేసి చూపించడమే సిఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రాచువారిపల్లి తండా నుంచి వీరేపల్లిపేట వరకూ రూ. 1.4 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన తారురోడ్డును మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. సిఎం జగన్ సహకారంతో నియోజకవర్గ వ్యాప్తంగా 150 గ్రామాలకు అప్రోచ్ రోడ్లు నిర్మించామన్నారు. ప్రజలకు అత్యవసర సేవలను(108, 104వాహనాలు) అందు బాటులోకి తీసుకొచ్చామన్నారు. కులం, మతం, వర్గం, పార్టీ అనే భేదం లేకుండా అర్హులందరికీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందజేస్తున్నామన్నారు. వీటిని చూసి ఓర్వలేని కొందరు బురద చల్లే కార్యక్రమాలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపిపి అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచులు, ఎంపిటిసిలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

టిడిపి-జనసేన పొత్తుతో వైసిపి గుండెల్లో గుబులు

ప్రజాశక్తి-కదిరి అర్బన్

టిడిపి – జనసేన పొత్తుతో వైసిపి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నా యని నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

పట్టణంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి జనసేన–టిడిపి కలయిక అపవిత్రం అనడం తగదన్నారు. గతంలో మీరు ప్రజారాజ్యం నుంచి కాంగ్రెస్ పార్టీలోకి, అక్కడి నుంచి వైసిపిలోకి మారిన మీరు ఇలాంటి మాట్లాడటం శోచనీయమన్నారు. 'గుంతల ఎపికి దారేదీ' కార్యక్రమంలో భాగంగా జనసేన–టిడిపి ఉమ్మడిగా ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇకనైనా వ్యక్తిగత విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని హితవు పలికారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు కాయల చలపతి, ఉపాధ్యక్షులు లక్ష్మణ, ప్రధాన కార్యదర్శులు అంజిబాబు, గుంతా ప్రతాప్, కార్యదర్శి లోకేష్ , మండల కన్వీనర్లు సాకే రవికుమార్, భుక్యా రవీందర్‌నా యక్, కనంపల్లి అనుప్రసాద్, చెక్కా నాగరాజు, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలి

ధర్మవరం టౌన్ : విశాఖపట్నంలో జరిగిన ప్రమాదంలో నష్టపోయిన మత్స్యకార కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని జనసేన పార్టీ మత్స్యకార రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెస్త శ్రీనివాసులు డిమాండ్ చేశారు. పట్టణంలో మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకారుల బోటు అగ్నికి ఆహుతి కావడం దురదృష్టకరమన్నారు. ఈ ప్రమాదం వల్ల పలు కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన ఆదుకుని, బోటును తయారు చేసి ఇవ్వాలని కోరారు. మత్స్యకారులకు ప్రమాదం సంభవిస్తే వారి కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కేటాయించాల న్నారు. ప్రమాద ఘటన తెలిసిన వెంటనే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రూ. 50 వేలు ప్రకటించారని తెలిపారు.

పాఠశాలకు క్రీడాసామగ్రి వితరణ

ధర్మవరం టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడారంగంలో మరింత నైపుణ్యం సాధించాలనే ఉద్దేశంతో పూర్వ విద్యార్థులు రూ. 30 వేల విలువ చేసే టేబుల్ టెన్నిస్ బోర్డ్, బ్యాట్స్, బాల్స్ అందజేశారని హెచ్‌ఎం శైలజ తెలిపారు. పాఠశాలలో మంగళవారం హెచ్‌ఎం మాట్లాడుతూ 1974–79 మధ్య చదివిన పూర్వ విద్యార్థులు నరేందర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, కెఎల్ఎన్.ప్రసాద్, మునిరత్నం, ముకుందనాయుడు, రామకృష్ణ, రామ్మోహన్ కలిసి వాటిని అందజేశారన్నారు. కార్యక్రమంలో పిడి నాగేంద్ర, హిందీ టీచర్ వేణుగోపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి డికె బాబు ఆర్థికసాయం

తలుపుల : ఇటీవల స్థాని బిసి కాలనీకి చెందిన రాము అనారోగ్యంతో మృతి చెందగా సేవాదళ్ జోనల్ ఇన్‌ఛార్జి చింతకుంట కృష్ణారెడ్డి (డికె బాబు) మంగళవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ. 20 వేలు అందజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ఫయాజ్‌అహ్మద్, మౌలా, శ్రీనాథ్, హరి, గంగరాజు, అమీన్, మౌలాలి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మచ్చలేని నాయకుడు చంద్రబాబు

ప్రజాశక్తి-గోరంట్ల రూరల్

టిడిపి అధినేత చంద్రబాబు మచ్చలేని నాయకుడని, ఎంతమంది ఎన్ని కుట్రలు చేసినా ఆయన నీతి నిజాయితీ ముందు నిలబడలేరన్న విషయం తెలిపోయిందని టిడిపి మైనార్టీ సెల్ సహాయ కార్యదర్శి అజ్మతుల్లా తెలిపారు. గోరంట్లలో మంగళవారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ఎలాంటి అవినీతికి పాల్పడకపోయినా వైసిపి ప్రభుత్వం కక్ష సాధింపుతో ఆయనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపి, అన్యాయంగా జైలులో పెట్టడం బాధాకరమైన విషయం అన్నారు. అయితే హైకోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయడం హర్షణీయమన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం రాజకీయాలు చేసే చంద్రబాబుకు ప్రజలు అండగా ఉంటారని, 2024 ఎన్నికల్లో టిడిపికి పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు

ఆరోపణలపై చర్చకు సిద్ధమా..?

ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి కందికుంట సవాల్

ప్రజాశక్తి-కదిరిటౌన్

నాపై చేసిన భూ కబ్జాలు, ఇతర ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమా అని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డికి సవాల్ చేశారు. కందికుంట మంగళవారం పట్టణంలోని తన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లా

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కందికుంట

డుతూ ఎమ్మెల్యే ఉనికి కోసమే తనపై అసత్య, అర్థ రహిత ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ఎన్నికల సమయంలో లబ్ధి పొందేందుకు వైసిపి మీడియా ద్వారా గ్లోబల్ ప్రచారం చేశావని విమర్శించారు. తాను ఇంచు భూమి కబ్జా చేసినట్లు నిరూపించాలని ఛాలెంజ్ చేశారు. టిడిపి హయాంలో జరిగిన హంద్రీనీవా కాలువను తమ అభివృద్ధే అని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఎమ్మెల్యే ఎక్కడ అభివృద్ధి చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

ఆటోనగర్ వాసులు వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-హిందూపురం

పట్టణంలోని ఆటోనగర్ ప్రాంతానికి చెందిన నూరుల్లా, ముషీరా బేగం, తదితర 150 మంది వార్డు ప్రజలు మంగళవారం టిడిపి నుంచి వైసిపిలోకి చేరారు. వీరికి

వైసిపిలో చేరిన వారితో ఇన్‌ఛార్జి దీపిక

ఇన్‌ఛార్జి దీపిక వైసిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ సిఎం జగన్ పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృ ద్ధిని చూసి ఆకర్షితులపై పార్టీలో చేరామన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పని చేస్తామన్నారు. కార్యక్రమం లో బి.బ్లాక్ కన్వీనర్ నరేష్, నాయకులు బాబురెడ్డి, హనుమంతరెడ్డి, డాక్టర్ బాషా, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల జీవితాలు కుదేలు

ప్రజాశక్తి -పెనుకొండ

వైసిపి పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా భవన నిర్మాణ కార్మికుల జీవితాలు కుదేలయ్యాయని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సవితమ్మ పేర్కొన్నారు. ఆమె మంగళవారం

కార్మికులతో మాట్లాడుత్ను సవితమ్మ

పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల మంది భవన కార్మికులు ఉన్నారని, వైసిపి విధానాల వల్ల వారిలో 70 శాతం మంది పరిస్థితి అగమ్యగోచంగా మారిందన్నారు. దీంతో భవన నిర్మాణ కార్మికులు వలస పోతున్నారన్నారు. ఆమె వెంట నాయకులు వెంకటరమణ, శ్రీరాములు, సూర్యనారాయణ, రంగప్ప, రమణమ్మ, త్రివేంద్రనాయుడు, బాబుల్‌రెడ్డి, పోతన్న, శ్రీనివాసులు, వెంకటేష్, గోవిందప్ప, కార్యకర్తలు ఉన్నారు.

సమ్మెటివ్-1 పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయండి

బత్తలపల్లి : ఈ నెల 28వ తేదీ నుంచి జరగనున్న సమ్మెటివ్–1 పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలని ఎంఇఒ సుధాకర్‌నాయక్ ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన మంగళవారం మండల పరిధిలోని వెంకటగారిపల్లి, అనంతసాగరం, ఎం.చెర్లోపల్లి, బత్తలపల్లి నార్త్, మెయిన్ పాఠశాలలను సందర్శించారు. రెండో సెమిస్టర్ పాఠ్యపుస్తకాలు ప్రతి విద్యార్థి వద్ద ఉండాలన్నారు. ఆకడమిక్ క్యాలెండర్ ప్రకారం సిలబస్ పూర్తి చేయాలన్నారు. అనంతసాగరం ప్రాథమిక పాఠశాలలో జగనన్న గోరుముద్ద మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ముదిగుబ్బ, తాడిమర్రి మండలాల 6, 7, 8 తరగతుల ఉపాధ్యాయులకు బత్తలపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో లర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం(లాంగ్వేజ్, నాన్ లాంగ్వేజ్)ను ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకూ నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ చాముండేశ్వరి తెలిపారు.

సిఎం జగన్‌తోనే పేదల అభివృద్ధి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-గాండ్లపెంట

రాష్ట్రంలో పేదలు అభివృద్ధి చెందాలంటే ఎపికి జగనే సిఎం కావాలని ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే మండల పరిధిలోని కురమామిడి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన అందాలన్న ఉద్దేశంతో సిఎం జగన్ గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రామనాయక్, ఇఒఆర్‌డి సునీత, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, టి.ఓబుళమ్మ, అగ్రికల్చర్ అసిస్టెంట్ టి.పూజిత ఎంపిపి జగన్మోహన్, వైసిపి మండల కన్వీనర్ జి.రవీంద్రరెడ్డి, భాస్కర్‌రెడ్డి, సర్పంచులు సి.సుధాకర్, బి.శాంతమ్మ, బి.రవీంద్రనాయక్, మండల ఆర్‌బికె ఛైర్మన్ వైవి.శంకర నాయుడు, ఖాజావలి, గోపాల్‌నాయక్, ఆంజనేయులునాయక్, బాలకృష్ణనాయక్ పాల్గొన్నారు.

తలుపుల : ప్రజలతో మమేకం కావడానికి 'వై ఎపి నీడ్స్ జగన్' మంచి అవకాశమని ఎమ్మెల్యే డాక్టర్ పివి.సిద్ధారెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని ఉడమలకుర్తి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. తొలుత సచివాలయంలో ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును, ఆ తర్వాత వైసిపి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అధికారులు, వైసిపి ప్రజాప్రతి నిధులు, మండల కన్వీనర్లు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల పరిధిలోని పి. కొత్తపల్లి గ్రామ సచివాలయం పరిధిలో నిర్వహించిన 'వై ఎపి నీడ్స్ జలన్' కార్యక్రమంలో ఎమ్మెల్యే పివి.సిద్ధారెడ్డి, పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు వరం అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి కె.రమణరెడ్డి, వైస్ ఎంపిపి నారాయణ స్వామి, నిరంజన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

హిందూపురం : ప్రజలు గత టిడిపి పాలనకు, ప్రస్తుత జగన్ పాలనకు తేడాను గమనించి మరోమారు వైసిపికి అండగా నిలవాలని వైసిపి ఇన్‌ఛార్జి దీపిక వేణురెడ్డి కోరారు. రూరల్ మండల పరిధిలోని బేవినహళ్లిలో సర్పంచి ఆనంద్ బాబు ఆధ్వర్యంలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దీపిక ఇంటింటికీ వెళ్లి అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం సచివాలయం వద్ద సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ ఎమ్మెల్యే బాలకృష్ణ నియోజకవర్గ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఒ నరేంద్రబాబు, జడ్పిటిసి నాగభూషణప్ప, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, నక్కలపల్లి శ్రీరామ్‌రెడ్డి, మండల కన్వీనర్ రాము, సర్పంచులు దేవరాజు, ఆదెప్ప, మూర్తి, నాయకులు మల్లేష్, నాగరాజు, శ్రీనివాసులు, టి.ఆదెప్ప, ప్రభావతి, సుజాతమ్మ, శ్రీరాములు, శివప్ప, ప్రసన్న, లక్ష్మీనారాయణ, కెఎస్.రామాంజనరెడ్డి, శ్రీరాములు, మంజునాథ్ పాల్గొన్నారు.

గాండ్లపెంట : కురమామిడి సచివాలయంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సిద్ధారెడ్డి

అమరాపురం : సిఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కుంచితి వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ రాజేశ్వరి శంకర్‌రెడ్డి తెలిపారు. అమరాపురం మండల పరిధిలోని బసవనపల్లి గ్రామ సచివాలయ ఆవరణలో 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆమె బస్టాండ్‌లో వైసిపి జెండాను, అనంతరం సచివాలయం ఎదుట సంక్షేమ పథకాల డిస్ ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఇఒఆర్‌డి నాగముని, పంచాయతీ కార్యదర్శి గోపాల్‌కృష్ణ, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్, జడ్పిటిసి సారక్క, నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న, డైరెక్టర్ చిక్కన్న, సర్పంచి భాగ్యమ్మ నరసింహమూర్తి, ఎంపిటిసి నరసింహమూర్తి, విఆర్ఒ శివన్న, నారాయణ, దివాకర్ పాల్గొన్నారు.

నేడు డి.చెర్లోపల్లిలో..

బత్తలపల్లి : మండల పరిధిలోని డి.చెర్లోపల్లి గ్రామ సచివాలయ పరిధిలో బుధవారం (నేడు) 'వై ఎపి నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపిపి బగ్గిరి త్రివేణి, జడ్పిటిసి కోటి సుధ, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు, వాలంటీర్లు పాల్గొనాలని కోరారు.

ఎపిని అప్పుల పాలుచేసిన వైసిపి

ప్రజాశక్తి-కొత్తచెరువు

సంక్షేమ పథకాల ముసుగులో సిఎం జగన్ రాష్ట్రాన్ని అప్పుల పాలుచేశారని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. 'బాబు ష్యూరిటీ –భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా ఆయన స్థానిక ఎస్సీ కాలనీలో టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం పంచాయతీలకు నిధులు ఇవ్వకపోవడంతో సర్పంచులు దిష్టిబొమ్మల్లా మిగిలిపోయారని, గ్రామాల్లో ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. రోడ్లన్నీ గుంతలుగా తయారయ్యాయన్నారు. రైతులను ఆదుకోవ డంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయకులు లక్ష్మీనారాయణ, నాగేంద్రప్రసాద్, డిపో భాస్కర్, ఆలకుంట శ్రీనివాసులు, సయ్యద్‌బాషా, చంద్రమోహన్, బోయ రాజు, నాయుడు, రామ్మోహన్, పెద్దన్న, ఎల్లమ్మ, రాధ, మాధవి పాల్గొన్నారు.

మడకశిర : మండల పరిధిలోని కల్లుమర్రి గ్రామంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో టిడిపి-జనసేన పార్టీల నాయకులు ఉమ్మడి మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికీ వెళ్లి పంపినీ చేశారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి, పట్టణ అధ్యక్షుడు మనోహర్, కల్లుమర్రి సర్పంచి నాగరాజు, ఉప సర్పంచి మోహన్, నియోజకవర్గ జనసేన అధ్యక్షుడు రంగస్వామి, పట్టణ అధ్యక్షుడు శివాజీ, నాయకులు కన్నా, కోట్ల రంగేగౌడ్, మల్లికార్జున, కృష్ణమూర్తి, రవికుమార్, మారుతిరెడ్డి, వీరక్యాతప్ప, పెద్ద మూర్తి, నరసింహమూర్తి, కొండప్ప, నరసన్న, జంగంరెడ్డి, ప్రభాకర్ పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి వస్తేనే భవిష్యత్తు ఉంటుందని క్లస్టర్ ఇన్‌ఛార్జి రాళ్లపల్లి షరీఫ్ పేర్కొ న్నారు. 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా తెలుగుతమ్ముళ్లు పట్టనంలోని 1వ వార్డులో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు పోతలయ్య. వి.షఫీ, నరేశ్, సురేశ్ పాల్గొన్నారు.

కనగానపల్లి : హిందూపురం పార్లమెంట్ బిసి సెల్ అధికార ప్రతినిధి పూజారి నాగభూషణం ఆధ్వర్యంలో కనగానపల్లిలో టిడిపి ఆధ్వర్యంలో మినీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో చల్లా బాలకృష్ణ, బట్టా సురేష్‌చౌదరి, పసల వెంకటేష్, చల్లా సోము, బట్టా నాగభూషణ, మాదినేని సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న పల్లె, నాయకులు

నేడు శివాపురంలో..

మడకశిర : పట్టణంలోని శివాపురంలో బుధవారం(నేడు) 'బాబు ష్యూరిటీ–భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి పట్టణ అధ్యక్షుడు మనోహర్, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో 1, 3, 8 వార్డుల్లో నిర్వహిస్తామని, పట్టణంలోని టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.